కుడికిళ్లలో వెల్లివిరిసిన మతసామరస్యం

- తొలిఏకాదశి కోసం మొహర్రం ఉత్సవాలు వాయిదా

కొల్లాపూర్, జూలై 17: హిందువులకు తొలిపండుగ తొలిఏకాదశి అయితే మొహర్రంతో ఇస్లాం నూతన సంవత్సరం ప్రారంభమవుతుంది. హిందువులు తొలిఏకాదశి రోజును అతిపవిత్రంగా జరుపుకొంటారు. ఉపవాసం ఉండి అత్యంత భక్తిశ్రద్ధలతో సూర్యోదయం కంటే ముందు నదీస్నానాలు ఆచరించి దేవతామూర్తులకు నైవేద్యం సమర్పిస్తారు. అలాగే ముస్లింలు, హిందువులు భక్తివిశ్వాసలతో జరుపుకొనే పీర్లపండుగ కూడా అత్యంత వైభవేతంగా జరుగుతోంది. పీర్ల చావిడి వద్ద అలాయ్‌తో సందడి ఉంటుంది. శోకతప్త హృదయాలతో జరుపుకొనే పీర్ల పండగులో హిందువులది పెద్ద పాత్ర ఉంటుంది. హిందువులకు, షియా ముస్లిం సోదరులకు ముఖ్యమైన తొలి ఏకాదశి, పీర్ల పండుగ ఒకే రోజు రావడం ఏ పండుగ జరుపుకోవాలనే సంకట స్థితి నెలకొంది. కొల్లాపూర్ మండలం కుడికిళ్ల గ్రామంలో మాత్రం తొలిఏకాదశి, పీర్ల పండుగ రోజు మరోసారి మతసామరస్యం ఉట్టిపడింది. గ్రామంలో రెండు వర్గాలకు చెందిన పెద్దలు చర్చించి పీర్ల పండుగను గురువారానికి వాయిదా వేశారు. మతసామరస్యానికి గట్టిపునాది వేసిన మత పెద్దలను పలువురు అభినందిస్తున్నారు.

పాఠశాలల్లో సమస్యలు పరిష్కరిస్తాం

- నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి
- నాగనూలు కస్తూర్బా విద్యాలయ భవనం ప్రారంభం

కస్తూర్బాగాంధీ పాఠశాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి

నాగర్‌కర్నూల్, జూలై 17 : నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తామని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని నాగనూలులో నూతనంగా నిర్మించిన కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పలు పాఠశాలల్లో నూతన భవన నిర్మాణాలను ఏర్పాటు చేసేందుకు దాతల సహకారాన్ని కోరడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డీఈవో గోవింద రాజులు పాల్గొన్నారు.

ఆయిల్‌పాం సాగు చేపట్టాలి

తిమ్మాజిపేట, జూలై 17 : ప్రభుత్వం కల్పిస్తున్న సబ్సిడీని సద్వినియోగం చేసుకొని రైతులు ఆయిల్‌పాం సాగు చేపట్టాలని ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పోతిరెడ్డిపల్లిలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. పలువురి రైతుల పొలాల్లో ఆయిల్‌పాం మొక్కను ఎమ్మెల్యే నాటారు. ఆయిల్‌పాం సాగుపై రాయితీలను ప్రభుత్వం ఇస్తున్నదన్నారు. ఒకసారి నాటితే 30ఏండ్ల వరకు దిగుబడి, రైతుకు ఆదాయం వస్తుందన్నారు. ఉద్యాన శాఖ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. ఎకరానికి రూ.50,198 సబ్సిడీ ఇస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 1,508 రైతుల పొలాల్లో 5,813 ఎకరాల్లో సాగు చేసినట్లు వెల్లడించారు. వచ్చే ఆర్థిక సంవత్సరానికి మరో 2,800 ఎకరాల సాగు లక్ష్యంగా నిర్ణయించుకున్నట్లు పేర్కొన్నారు.

పేదల బాంధవుడు మహేంద్రనాథ్

- కర్ణాటక మాజీ డీజీపీ పుట్టపాగ రవీంద్రనాథ్
- జొన్నలబొగుడలో మహేంద్రనాథ్ విగ్రహావిష్కరణ

మహేంద్రనాథ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న కర్ణాటక మాజీ డీజీపీ రవీంద్రనాథ్

పెద్దకొత్తపల్లి, జూలై 17: పేదల సంక్షేమం కోసం నిస్వార్థంగా పని చేసిన మహానేత మాజీ మంత్రి మహేంద్రనాథ్ అని కర్ణాటక మాజీ డీజీపీ పుట్టపాగ రవీంద్రనాథ్ అన్నారు. మండలంలోని జొన్నలబొగుడ స్టేజీ సమీపంలో మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ విగ్రహాన్ని సొంత ఖర్చులతో బీజేపీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్‌రావు ఏర్పాటు చేశారు. ఈ మేరకు బుధవారం వర్ధంతి సందర్భంగా ప్రత్యేక పూజలు చేసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో పలువురు మాట్లాడుతూ మహేంద్రనాథ్ అచ్చంపేట ఎమ్మెల్యేగా మంత్రిగా ఉంటూ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడంతోపాటు విద్యాపరంగా కళాశాలలు ఏర్పాటు చేసి ఉన్నత విద్యను అందించిన గొప్ప వ్యక్తి అన్నారు. అనంతరం కర్ణాటక మాజీ డీజీపీ రవీంద్రనాథ్ జొన్నలబొగుడ గ్రామంలోని పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. పాఠశాల అభివృద్ధి కోసం తన వంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో వనపర్తి బీజేపీ జిల్లా నాయకుడు ధరం సింగ్, మండలాధ్యక్షుడు భీమేశ్‌రెడ్డి, మహేంద్రనాథ్ అభిమానులు, వివిధ గ్రామాల నాయకులు ఉన్నారు.

మాజీ మంత్రికి ఘన నివాళి..

నాగర్‌కర్నూల్, జూలై 17 : మాజీ మంత్రి పుట్టపాగ మహేంద్రనాథ్ వర్ధంతిని అభిమాన సంఘం ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కేంద్రంలోని జాతీయోన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట, జూలై 17 : పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహేంద్రనాథ్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ దంపతులు బుధవారం పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మొహర్రం వేడుకల్లో అపశృతి

అచ్చంపేట రూరల్, జూలై 17 : మండలంలోని ఘనపూర్‌లో మొహర్రం వేడుకల్లో ఆపశృతి చోటుచేసుకున్నది. మంగళవారం రాత్రి మొహర్రం వేడుకల్లో భాగంగా గ్రామంలోని పీర్ల చావిడిఎదుట ఏర్పాటు చేసిన నిప్పుల కొలిమి (అలాయ్)లో వెళ్లిన వెంకటయ్య కాళ్లు కాలి తీవ్ర గాయాలయ్యాయి. హైదరాబాద్‌లోని ఓ దవాఖానకు తరలించి చికిత్సను అందిస్తున్నారు.

సంప్‌లో పడి చిన్నారి మృతి

తిమ్మాజిపేట, జూలై 17 : మండలంలోని ఆవంచకు చెందిన సౌమ్య కుమారుడు నిశాంత్(3) మంగళవారం సాయంత్రం ఇంటి ఎదుట ఆడుకుంటూప్రమాదవశాత్తు అక్కడే ఉన్న సంప్‌లో పడిపోయాడు. కుటుంబ సభ్యులు చిన్నారి ఆచూకీ కోసం గాలించి అనుమానంతో సంప్‌లో చూడగా విగత జీవిగా కనిపించాడు. వెంటనే బయటకు తీయగా అప్పటికే మృతి చెందాడు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

OLD AGE HOME
★ఒంటిగా హోంకేర్: వంట, ఇంటిపని, వృద్ధులకు, పేషెంట్లను, చిన్నపిల్లలను 24 గం॥ చూసుకొనుటకు మీ ఇంటివద్దకే Sr. కేర్‌టేకర్స్‌ని పంపబడును, హైదరాబాద్. 8977639664, 8977639665.
NT-325763-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

భక్తిశ్రద్ధలతో తొలి ఏకాదశి

అచ్చంపేట టౌన్, జూలై 17 : పట్టణంలో తొలి ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆలయాలు ఉదయాన్నే భక్తులతో కిక్కిరిసాయి. అషాఢమాసం తొలి ఏకాదశితోనే పర్వదినాలు ప్రారంభమవుతాయని భ్రమరాంబ ఆలయ అర్చకుడు ఉదయశర్మ అన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీధర్, విష్ణువర్ధన్‌రెడ్డి, వెంకటేశ్ పాల్గొన్నారు.

ఉప్పునుంతల మండలంలో..

ఉప్పునుంతల, జూలై 17 : మండలంలోని గ్రామాల్లో బుధవారం ఏకాదశిని ఘనంగా నిర్వహించారు. వెల్జాల్, పెనిమిళ్ల, తాడూర్, కంసానిపల్లి, ఉప్పునుంతల ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కలు చెల్లించుకున్నారు.

లింగాల మండలంలో..

లింగాల, జూలై 17 : తొలి ఏకదశి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీకోదండ రామాలయంలో అర్చకులు రామాచార్యులు, సుదర్శనశర్మ 24జంటలతో సామూహికంగా సత్యనారాయణస్వామి వ్రతం చేయించారు.

కల్వకుర్తి మండలంలో..

కల్వకుర్తి రూరల్, జూలై 17 : కల్వకుర్తి మండలంలోని మార్చాల, కుర్మిద్ద, జీడిపల్లి, తర్నికల్, తోటపల్లి, రఘుపతిపేట గ్రామాలతోపాటు ఆయా గ్రామాల్లో పూజలు చేశారు.

కిక్కిరిసిన ఉమామహేశ్వరాలయం..

అచ్చంపేట రూరల్, జూలై 17 : ఆషాఢమాసం తొలి ఏకాదశిని పురస్కరించుకొని భక్తులు శివాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉమామహేశ్వరాలయం, పల్కపల్లి భవానీ రామలింగేశ్వరస్వామి ఆలయాలు భక్తులతో కిక్కిరిశాయి. ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పాపనాశినిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి కుంకుమార్చన పరమశివుడికి అభిషేకాలు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా కొండ మీది వరకు బస్సులు నడిపామని ఆర్డీసీ డీఎం మురళి దుర్గాప్రసాద్ తెలిపారు. సీఐ రవీందర్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

అమ్రాబాద్ మండలంలో..

అమ్రాబాద్, జూలై 17 : అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో ప్రజలు తొలి ఏకాదశి, మొహర్రం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. మద్దిమడుగు, అమ్రాబాద్ మండలంలోని అంతర్గంగా, మన్ననూర్ లింగమయ్య, అమ్రాబాద్‌లోని అమరేశ్వరాలయాల్లో శివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అదేవిధంగా ఉమ్మడి మండలాల్లో పీర్లచావిడీల్లో భక్తులు దట్టీలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి, జూలై 17 : శివ కేశవులకు ప్రీతిపాత్రమైన తొలి ఏకాదశి వేడుకలను బుధవారం కల్వకుర్తిలో భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

తిమ్మాజిపేట మండలంలో..

తిమ్మాజిపేట, జూలై 17 : తొలి ఏకాదశిని బుధవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అప్పాజిపల్లి, ఆవంచ, తిమ్మాజిపేటలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

చారకొండ మండలంలో..

చారకొండ, జూలై 17 : తొలి ఏకాదశి సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలతోపాటు సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో పూజలు చేశారు.

కిటకిటలాడిన ఆలయాలు..

బిజినేపల్లి, జూలై 17 : తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని పాలెం, వట్టెం, బిజినేపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయాలతోపాటు వడ్డెమాన్, మమ్మాయిపల్లి, గంగారం గ్రామాల్లోని శివాలయాల్లో భక్తులతో కిటకిటలాడాయి. పాలెం, వట్టెం వెంకటేశ్వరస్వామి ఆలయాల్లో సత్యనారాయణస్వామి వ్రతాలు నిర్వహించారు.

నల్లమలలో..

కొల్లాపూర్, జూలై 17 : నల్లమలలోని కృష్ణానది తీరం శివనామస్మరణం మార్మోగింది. కొల్లాపూర్ మండలం సోమశిల, అమరగిరి, సింగోటం పుణ్యక్షేత్రాల్లో బుధవారం తెల్లవారుజాము నుంచే భక్తులు పెద్దఎత్తున ఆలయాల్లో పూజలు నిర్వహించారు. లలితాసోమేశ్వర ఆలయంలో, అమరగిరి మల్లయ్యసెలకు, కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరించి గంగమ్మను పూజించారు.

కోడేరు మండలంలో..

కోడేరు జూలై 17 : కోడేరుతోపాటు వివిధ గ్రామాల్లో బుధవారం తొలిఏకాదశి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు రాఘవేంద్రశర్మ, జంగం శివయ్య తదితరులు పాల్గొన్నారు.

తాడూరు మండలంలో..

తాడూరు, జూలై 17 : మండలంలోని వివిధ గ్రామాల్లోని ఆలయాల్లో తొలి ఏకాదశి సందర్భంగా పూజలు చేశారు.

వంగూరు మండలంలో..

వంగూరు, జూలై 17 : మండలంలోని వివిధ గ్రామాల్లో తొలి ఏకాదశి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.

బిజినేపల్లి : పాలెంలో వ్రతాలు చేస్తున్న భక్తులు

అచ్చంపేట టౌన్ : శివయ్యకు అభిషేకం చేస్తున్నభక్తులు

కల్వకుర్తి : వ్రతాలు చేస్తున్న భక్తులు

అప్పాజిపల్లి లక్ష్మీనర్సింహ్మస్వామి ఆలయంలో వ్రతాలు చేస్తున్న భక్తులు

సిరుసనగండ్ల సీతారామచంద్రస్వామి ఆలయంలో సత్యనారాయణ వ్రతాలు..

ఉమామహేశ్వరంలో పూజలు చేస్తున్న భక్తులు

అమ్రాబాద్ : అమరేశ్వరాలయంలో శివుడికి పూజలు చేస్తున్న భక్తులు

కోడేరు శివాలయంలో పూజలు చేస్తున్న భక్తులు

పండుగ సాయన్నకు ఘన నివాళి

నాగర్‌కర్నూల్, జూలై 17 : పండుగ సాయన్న జయంతిని జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా సంఘాల నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల పక్షాన పోరాటం చేసిన యోధుడు పండగ సాయన్న అని కొనియాడారు. ఆకలితో అలమటించే వారిని చేరదీశాడన్నారు. కార్యక్రమంలో మల్లికార్జున్, సైదులు, లక్ష్మయ్య, సహదేవుడు, సత్యం తదితరులు పాల్గొన్నారు.

సాయన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

నేడు రుణమాఫీ సంబురాలు

నాగర్‌కర్నూల్, జూలై 17 : రైతువేదికల్లో గురువారం నిర్వహించే రుణమాఫీ సంబురాల్లో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ బుధవారం ప్రకటనలో కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రుణమాఫీ మొదటి దశలో రూ.లక్ష వరకు రైతుల ఖాతాలో జమకానున్న సందర్భంగా ఈ నెల 18వ తేదీన జిల్లా వ్యాప్తంగా ఉన్న 20రైతు వేదికల్లో సాయంత్రం 4గంటలకు సంబురాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

ఘనంగా ఏకలవ్య జయంతి

నివాళులర్పిస్తున్న నాయకులు

లింగాల, జూలై 17 : ఏకలవ్యుడి అడుగుజాడల్లో యువత నడవాలని ఆ సంఘం రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, తిరుపతయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏకలవ్య జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఏకలవ్యుడు మహాభారతంలో గురుభక్తిని చాటి గొప్ప ఔనత్యాన్ని చాటారన్నారు. కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాలాజీ, రాజునాయక్, ఎరుకల సంఘం నాయకులు వెంకటయ్య, రాజు, వెంకటయ్య, నర్సింహులు, నాగేశ్వర్, పర్వతాలు, విజయలక్ష్మి, దిలీప్, రవి పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

అచ్చంపేట టౌన్, జూలై 17 : పట్టణంలోని పటేల్ ఫంక్షన్ హాల్‌లో తైక్వాండో కరాటే పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేసినట్లు మాస్టర్ శేఖర్ తెలిపారు. పట్టణానికి చెందిన జమాల్ గోల్డ్ మెడల్ సాధించాడని, ఈనెల 19 నుంచి 21వరకు మంచిర్యాల జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి తైక్వాండో కరాటే పోటీలకు జమాల్ ఎంపికయ్యాడని తెలిపారు.

మెసేజ్ ఓపెన్ చేస్తే లక్షా 50వేలు ఖాళీ

బిజినేపల్లి, జూలై 17 : మండలంలోని పాలెం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సైబర్‌నేరగాళ్ల ఉచ్చులో పడి రూ.లక్షా 50వేలు పోగొట్టుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాలెం గ్రామానికి చెందిన మునిస్వామి సెల్‌ఫోన్‌కు మంగళవారం మెసేజ్ వచ్చింది. దాన్ని ఓపెన్ చేయగా తన బ్యాంకు ఖాతా నుంచి రూ.లక్షా 50వేలు కట్ అయినట్లు తెలిపారు. ఈ ఘటనపై బాధితుడు 1930 నెంబర్‌కు, పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

ఇసుక రవాణా చేస్తే చర్యలు

కల్వకుర్తి రూరల్, జూలై 17 : ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని కల్వకుర్తి ఎస్సై మాధవరెడ్డి హెచ్చరించారు. బుధవారం కల్వకుర్తి మండలం గుండూరు గ్రామం దుందుభీ వాగు నుంచి అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్నారన్న సమాచారం మేరకు ఐదు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశారు.

వాయిస్ ఫర్ గర్ల్స్‌పై అవగాహన

అచ్చంపేట రూరల్, జూలై 17 : మండలంలోని ఐనోల్ బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో వాయిస్ ఫర్ గర్ల్స్ కార్యక్రమంపై బుధవారం అవగాహన కల్పించారు. శక్తి సామర్థ్యాలు పెంపొందించుకోవడం, ఆపదలో ధైర్యం తదితర అంశాలను గురించి వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వాణి సరళ, శిక్షకులు అనూష, పద్మావతి, సంజన పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ మహిళ మృతి

బిజినేపల్లి, జూలై 17 : మండలంలోని ఖానాపూర్‌కు చెందిన నాగమ్మ(54) ఈనెల 7వ తేదీన తన ఇంట్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. గమనించిన స్థానికులు నాగర్‌కర్నూల్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు నాగరాజు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నాగశేఖర్‌రెడ్డి తెలిపారు.

ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

బిజినేపల్లి, జూలై 17 : ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని లింగసానిపల్లిలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం.. లింగసానిపల్లికి చెందిన సురేశ్(26) బుధవారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడికి భార్య, ముగ్గురు సంతానం ఉన్నారని గ్రామస్తులు తెలిపారు.

మత సామరస్యానికి ప్రతీక మొహర్రం



బి- తిమ్మాజిపేట రచ్చబండ వద్ద పీర్ల కలయిక సందర్భంగా వచ్చిన జనం

అచ్చంపేట టౌన్/రూరల్, జూలై 17 : అచ్చంపేట పట్టణంతోపాటు మండలంలో బుధవారం మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాత బజార్ చావిడిలో ఏర్పాటు చేసిన పీర్ల వద్ద భక్తుల తాకిడి అధికంగా ఉండడంతో ఏర్పాట్లు చేశారు. రామ్ రహీం లోకల్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో పానకం, షర్బత్‌ను భక్తులకు అందజేశారు. కార్యక్రమం లో యూనియన్ అధ్యక్షుడు మహబూబ్ అలీ, గౌరవాధ్యక్షుడు అషు, ఉపాధ్యక్షులు వెంకటేశ్, మల్లేశ్, ముస్తాక్, ఖాజామియా, అఖిల్, బురాన్ చందు, షౌకత్, అశోక్, అక్బర్, నవీన్, శివ, నిరంజన్, మీడియా ఇన్‌చార్జి అన్వర్, హరి సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మొహర్రం ఉత్సవాల్లో ఎమ్మెల్సీ గోరెటి..

కల్వకుర్తి, జూలై 17 : కల్వకుర్తి మండలం ఎల్లికల్ మొహర్రం ఉత్సవాల్లో బుధవారం ఎమ్మెల్సీ గోరెటి వెంకన్న పాల్గొన్నారు. పీర్ల చావిడిలో పీర్లకు దట్టీలు కట్టారు. నాలుగేండ్ల కిందట ఎల్లికల్‌లో పీర్ల పండుగ రోజున పీర్లను దర్శించుకున్న రోజే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫోన్ చేసి ఎమ్మెల్సీగా ఎంపిక చేస్తున్నట్లు నిర్ధారించారని గుర్తు చేసుకున్నారు. ఎమ్మెల్సీ వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు విజయ్‌గౌడ్, స్కైలాబ్, మల్లయ్య, మొగులాల్, యాదగిరి, శ్రీను, రాములు, శ్రీశైలం పాల్గొన్నారు.

కల్వకుర్తిలో..

కల్వకుర్తి/ కల్వకుర్తి రూరల్, జూలై 17 : హిందూ, ముస్లిం తేడా లేకుండా పీర్లకు భక్తులు దట్టీలు సమర్పించారు. మండలంలోని రఘుపతిపేట, గుండూర్, తోటపల్లి, తుర్కలపల్లి, మార్చాల, గ్రామాలతోపాటు ఆయా గ్రామాల్లో మొహర్రం వేడుకలు నిర్వహించారు.

వెల్దండ మండలంలో..

వెల్దండ, జూలై 17 : మండలంలోని కొత్ర, చెర్కూర్, పెద్దాపూర్, పోతేపల్లి, లింగారెడ్డిపల్లి, కుప్పగండ్ల, తిమ్మినోనిపల్లి తదితర గ్రామాల్లో మొహర్రం వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

దట్టీలను తీసుకొచ్చిన ఎమ్మెల్యే..

తిమ్మాజిపేట, జూలై 17 : మతసామరస్యానికి ప్రతీకైన మొహర్రం పండుగను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. హుస్సేనిఆలం, కోటపీర్లకు మొక్కులను చెల్లించుకునేందుకు ఉమ్మడి జిల్లాతోపాటు హైదరాబాద్, రంగారెడ్డి తదితర జిల్లాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఎమ్మెల్యే రాజేశ్‌రెడ్డి పీర్లకు దట్టీలను సమర్పించారు.

చారకొండ మండలంలో..

చారకొండ, జూలై 17 : మండలంలోని చారకొండ, జూపల్లి గ్రామాల్లో పీర్ల చావడి వద్ద భక్తులు పూజలు చేశారు. అనంతరం చెరువులో పీర్లను నిమజ్జనం చేశారు.

బిజినేపల్లి మండలంలో..

బిజినేపల్లి, జూలై 17 : మండలంలోని ఆయా గ్రామాల్లో మొహర్రం పండుగను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

కోడేరు మండలంలో..

కోడేరు, జూలై 17 : మండల కేంద్రమైన కోడేరు తీగలపల్లి, జనుంపల్లి, ఎత్తం, నాగులపల్లి, ముత్తిరెడ్డిపల్లి, బావాయిపల్లి గ్రామాల్లో మొహర్రం వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు.

తాడూరు మండలంలో..

తాడూరు, జూలై 17 : మండలంలోని వివిధ గ్రామాల్లో మొహర్రం వేడుకలను ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కులమతాలకతీతంగా పురవీధుల గుండా డప్పుచప్పుళ్ల మధ్య ఊరేగింపు నిర్వహించారు.

పెద్దకొత్తపల్లి మండలంలో..

పెద్దకొత్తపల్లి, జూలై 17 : మండలంలోని సాతాపూర్, పెద్దకొత్తపల్లి, పెద్దకారుపాముల, మరికల్, ముష్టిపల్లి, చంద్రకల్, తీర్నాంపల్లి, చంద్రబండ తండా తదితర గ్రామాల్లో బుధవారం మొహర్రం వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా పీర్లతో ఊరేగింపు నిర్వహించి పీర్లను నిమజ్జనానికి తరలించారు.

లింగాల మండలంలో..

లింగాల, జూలై 17 : తప్పెట దరువులు.. అలాయి చుట్టూ యువకులు చిందులు వేస్తూ గ్రామాల్లో మొహర్రం వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. హిందూ, ముస్లి అంటూ తేడాలేకుండా మత సామరస్యానికి ప్రతీకగా వేడుకలను చేపట్టారు. పలువురు యువకులు వివిధ వేషధారణలతో అలరించారు. అనంతరం గ్రామాల సమీపంలో చెరువుల వద్ద పీర్లను నిమజ్జనం చేశారు.

వంగూరు మండలంలో..

వంగూరు, జూలై 17 : మండలంలోని వివిధ గ్రామాల్లో మొహర్రం వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కల్వకుర్తిలో పీరుకు దట్టీ సమర్పిస్తున్న మహిళ

లింగాలలో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు

కోడేరులో పీర్లను ఊరేగిస్తున్న భక్తులు

తాడూరు : సిర్సవాడలో పీర్ల ఊరేగింపు..